క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన



వేతనదారు మస్తర్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: మండలంలోని గిట్టుపల్లి గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ ఎస్.హరిహరరావు శనివారం పరిశీలించారు. వేతనదారులతో ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 గంటలకు పనులకు హాజరై, 10:30 లోపు ముగించాలని చెప్పారు. తాగునీరు వెంట తెచ్చుకోవాలని పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ నుంచి కొత్త పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్, మేట్లు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కొత్తవెలగాడ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యకళ

గంట్యాడ: మండలంలోని కొత్తవెలగాడ, తాటిపూడి, మధుపాడ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గజపతినగరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ సూర్యకళ శనివారం సందర్శించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ పి.నీలకంటేశ్వరరెడ్డి, ఎంఈఓ వెంకటరావు, ఐసీడీఎస్ పీఓ ఉమాభారతి, ఆర్ఐ హరిప్రియ తదితరులు ఉన్నారు.

ఆక్రమణల అడ్డగింత



ప్రభుత్వ భూమిని సర్వే చేస్తున్న వీఆర్వో, గ్రామ సచివాలయ సర్వేయర్లు

గుర్ల: మండలంలోని పెనుబర్తి రెవెన్యూ పరిధిలో గల 1వ సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని గరివిడి మండలం గెడ్డపువలసకు చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తుండగా.. అధికారులు అడ్డుకున్నారు. ఆక్రమణదారులు జేసీబీతో ప్రభుత్వ భూమిని శనివారం చదును చేస్తుండగా... గుర్ల మండల రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఆక్రమణదారులకు నోటీసులు అందించాలని వీఆర్ఓ చిన్నారావును ఆదేశించారు.

పక్కాగా మెనూ అమలు చేయండి



చిన్నారులతో ముచ్చటిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పక్కాగా అమలు చేయాలని ఎంపీడీఓ ఎస్. హరిహరరావు అన్నారు. మండలంలోని గిట్టుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు, మెనూపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేంద్రాలను ఒక్కపూట మాత్రమే తెరవాలని సూచించారు.

చింతలపేటలో తాగునీటి సమస్య

గుర్ల: మండలంలోని చింతలపేట గ్రామస్తులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. రక్షిత మంచి నీటిని సరఫరా చేసే మోటారు పంపు పాడైంది. అధికారులు స్పందించి మోటారుకు మరమ్మతులు చేయించి తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గిరిజన రైతుల నిరసన

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి గిరిజన పంచాయతీల్లో గిరిజన భూములు అన్యాక్రాంత మవు తున్నాయని, పట్టా ఒకరి చేతిలో భూమి మరొకరి చేతిలో ఉండడం వల్ల గిరిజనులకు అన్యాయం జరుగు తోందని ఏపీ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆరోపించారు. కొండగంగుబూడి గ్రామంలో గిరిజన రైతులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ కొండగంగుబూడి పంచాయతీలో గిరిజనుల డీపట్టా భూములను రైతులకు రెగ్యులర్ చేయలేదన్నారు. డీపట్టా భూములను విక్రయించనట్లు గుర్తించి, వాటిని పీఓటీలో పెట్టాల్సిన రెవెన్యూ అధికారులు... అమ్మేసిన భూములను రెగ్యులర్ చేస్తూ గిరిజన రైతుల వద్ద ఉన్న భూములను పీఓటీలో పెడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బొద్దాం కేంద్రంగా నడుస్తున్న ఓ కంపెనీ గిరిజనులను మాయచేసి ఎకరా భూమికి రూ.2 నుంచి రూ.3 లక్షలు ఇచ్చి తెల్లకాగితాలపై సంతకాలు చేసి భూమిని రాయించుకుంటోదని విమర్శించారు.జిల్లా అధికారులు స్పందించి పట్టా ఉన్న అసలైన గిరిజన రైతులకు భూమి అప్పగించాలని కోరారు.

అవినీతి రహిత పాలన అందించాం..

- ప్రతీ ఇంటికి మేలు చేశాం
- సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచాం
- మరోమారు సీఎం జగన్‌ను ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో ఎంపీ బెల్లాన



చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌కు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మాజీ సర్పంచ్ మీసాల సరోజిని

చీపురుపల్లి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ అయిదేళ్లలో అవినీతి రహిత పారదర్శక పాలన అందించిందని, సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ సమప్రాధా న్యం ఇచ్చారని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. చీపురుపల్లి పట్టణంలోని గవిడివీధి, జి.అగ్రహారం తదితర ప్రాంతాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. పలువురి ఇళ్లకు వెళ్లి ఎన్ని కల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇటీవల టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ జెడ్పీటీ సీ మీసాల వరహాలనాయుడు, మాజీ సర్పంచ్ మీసాల సరోజిని దంపతుల నివాశానికి వెళ్లారు. ఈసం దర్భంగా వారు ఆయనకు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఎంపీ మాట్లాడుతూ వైఎస్సార్ సీ పీ ప్రభుత్వంలో ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, మీకు మేలు జరిగిందని అనిపిస్తే మరోసారి తమను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. సీఎం జగన్ అయిదేళ్ల పరి పాలన దేశ చరిత్రలో నిలిచిపోతుందని, ఏ రాష్ట్రంలోనూ అ మలు కానన్ని సంక్షేమ పథకాలు ఆంధ్రప్ర దేశ్‌లో అమలు జరిగాయ న్నారు. ఒక్క రూపాయి లంచం లేకుండా లబ్ధిదారులకు పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి గోవింద, తిరుమల, గవిడి సురేష్, మీసాల బాలు తదితరులు ఉన్నారు.



దత్తిరాజేరు: పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్ బాబు

ప్రజలతో మమేకం కావాలి

- వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: ఎన్నికల సమయం సమీపిస్తోందని, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి.సూర్యనారాయణరాజు(సురేష్‌బాబు) దిశానిర్దేశం చేశారు. విజయన గరంలో ఎమ్మెల్యే నివాసంలో దత్తిరాజేరు, గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, జామి మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఆయా మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, జే సీఎస్ కన్వినర్లు, ముఖ్య నాయకులతో శనివా రం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఈ అయిదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని వివరించి, వారి మద్దతు కోరాలని సూచించారు. పేద,బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యం ఇచ్చారని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజల ఆశీర్వాదం కోరాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఏఎంసీ చైర్మన్ ముత్యాలనాయుడు, ఎంపీపీలు చల్లా చల్లంనాయుడు, గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీలు రౌతు రాజేశ్వరి, గార తౌడు, రాపాక సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో నాయకుల చిత్రపటాలు ఉంచొద్దు

- వ్యవసాయశాఖ ఏడీఏ మహరాజన్



దుకాణదారులతో మాట్లాడుతున్న ఏడీఏ మహరాజన్

గజపతినగరం రూరల్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎరువుల దుకాణాల్లో ప్రజాప్రతిని ధులు, రాజకీయ నాయకుల చిత్రపటాలు ఉండకూడదని వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు మహరాజన్ అన్నారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎరువుల దుకాణాదారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎరువుల బస్తాలు పంపిణీ చేసే ముందు వాటిపై ప్రజాప్రతినిధుల చిత్రాలు ఉన్నట్లయితే తొలగించాలని సూచించారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు అమ్మితే చర్యలు తప్పవన్నారు. మెంటాడ, గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు మండలాల వ్యవసాయ అధికారులు గోకుల్‌కృష్ణ, మల్లికార్జునరావు, ధనలక్ష్మి, గోవిందమ్మ, ఎరువుల దుకాణదారులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తరించాలి

చీపురుపల్లి: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించాలని లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఏ.గోపాలరావు సూచిం చారు. స్థానిక లయన్స్‌క్లబ్ హాల్‌లో శుక్రవారం రాత్రి లయన్స్‌క్లబ్, స్టార్స్ లయన్స్‌క్లబ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు క్లబ్‌ల ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవాలపై ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ చీపురు పల్లిలో చాలా కాలంగా నిత్యాన్నదాన పథకం నిర్వహించడం చాలా గొప్ప విషయ మన్నారు. ప్రస్తుతం 30 మందికి రోజూ భోజనం అందజేస్తు న్నారని ఈ సంఖ్యను పెంచాలన్నారు. అలాగే లయన్స్‌క్లబ్ సభ్యత్వాలను పెంచాలని, ఎక్కువ మంది సభ్యులు ఉంటే సేవా కార్యక్రమాలు చక్క గా నిర్వహించుకోవచ్చని అన్నారు. 2022-23లో ఉత్త మ సేవలు అందించిన అప్పటి అధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, కె.పుండరిలకు క్లబ్ ఎక్స్ లెన్స్ అవార్డులు అందజేశారు. అనంతరం జిల్లా గవర్నర్ గోపాలరావును లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. లయన్స్, స్టార్స్ క్లబ్‌ల అధ్యక్షులు ఎస్.వి. జి.శ్రీనివాసరావు, ఎస్.దుర్గారావు, ఎస్.సన్యాసిరావు, ఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్‌ను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

27న మండల సర్వసభ్య సమావేశం

లక్కవరపుకోట: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీన ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించనున్న ట్లు ఎంపీడీఓ కె.రూపేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈసమావేశంలో సాధారణ పరిపాలన అంశాలనే చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

28న కొత్తవలస మండలంలో..

కొత్తవలస: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 28వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ ఎస్.రమణయ్య శనివారం ఓ ప్రకటణలో తెలిపారు. ఎంపీపీ ఎస్.గోపమ్మ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

నీటిని పొదుపుగా వినియోగిద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

బొండపల్లి: భవిష్యత్ తరాలకు కొరత లేకుండా నీటివనరులను ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత పొదుపుగా వాడాలని, నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయనగరం జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 పీఓ బొత్స ధర్మారావు అన్నారు. మండలంలోని గొట్లాం గ్రామంలో ఎన్ఎస్ఎస్ పోగ్రాంలో భాగంగా 5వ రోజు శనివారం నిర్వ హించిన శిబిరంలో గ్రామస్తులు, విద్యార్థులకు జలవనరుల సంరక్షణపై అవగాహన కల్పించారు. వృథా, వర్షం నీటిని భూగర్భంలోకి ఇంకే విధంగా నివాసాల వద్ద ఇంకుడు గుంతలు తవ్వాలని సూచించారు. నీటిని పొదుపుగా వాడతామని, వృథాచేయబోమని విద్యార్థులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఆర్ఓ ప్లాంట్ ద్వారా సమృద్ధిగా తాగునీరు



కె.పాలవలసలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కె.పాలవలస గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటు ద్వారా ప్రజలకు స మృద్ధిగా మినరల్ వాటర్ అందుతోంది. గ్రామంలో నేషనల్ రూర్బన్ మిషన్(ఎన్ఆర్‌యూఎం) నిధులు రూ.5 లక్షలతో ఈ ప్లాం టు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఇది వరకే ఇందిరమ్మ సుజలదార వాటర్ ట్యాంకు నుంచి ఇంటింటికీ తాగునీరు అందిస్తు న్నారు. అయితే కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తున్నప్పటికీ వర్షాకాలంలో నీరురంగు మారి కలుషితమవుతోంది. ఈ క్రమంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎంపీపీ మీసాల విజయలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్ఓ ప్లాంటును ఏర్పాటు చేయించారు.

నేడు అమ్మవారి మారు జాతర

చీపురుపల్లి: చీపురుపల్లి ప్రజల ఇలవేల్పు కనకమహాలక్ష్మి అమ్మవారి 26వ జాతర మహోత్సవాల్లో భాగంగా ఆదివారం మారు జాతర ఘనంగా నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, ఈఓ జి.శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 4 గంటల నుంచే అమ్మవారికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దేవస్థానం వద్ద భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో తనిఖీలు



వెల్ నెస్‌సెంటర్ సిబ్బంది వైద్యసేవలపై విద్యార్థులను ఆరా తీస్తున్న డీపీహెచ్ఎన్ఓ సత్యవతి

గజపతినగరం: మండలంలోని జిన్నాం గ్రామంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ (డీపీహెచ్ఎన్ఓ) ఎం.సత్యవతి శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. వెల్‌నెస్ సెంటర్‌లో ప్రజలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వైద్యసేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాల విద్యార్థు లను పిలిపించి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది పాఠశాలకు వచ్చి వైద్య పరీక్షలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసు కున్నారు. ఆమె వెంట ఎస్ఓ ధర్మారావు, డీపీఓ నాయుడు, మరుపల్లి పీహెచ్‌సి సిబ్బంది ఉన్నారు.

అయ్యప్ప జన్మదిన వేడుకలు రేపు

చీపురుపల్లి: ఈనెల 25న హరిహరపుత్ర అయ్యప్ప జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక శివరాం రోడ్‌లోని మణికంఠ సన్నిదానంలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గురుస్వామి క్లాసిక్ రమణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు, పల్లకీ సేవ ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం సహించం



ఎస్.కోటలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

శృంగవరపుకోట: ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను హెచ్చరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్.కోట ఆర్ఓ, అయిదు మండలాల తహసీల్దార్‌లు, సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్‌ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఇతర అధికారులతో ఎన్నికల నిర్వహణ, నిబంధనల అమలు, కోడ్ ఆఫ్ కాండక్ట్ వంటి అంశాలపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, నియమావళి అమలులో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నియమా వళిపై రాజకీయవర్గాలకు, అభ్యర్థులకు అవ గాహన కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రస్తుతం అభ్యర్థు లు ప్రచారం చేస్తున్నందున ఎన్నికల కోడ్ ఉల్లంఘన లేకుండా అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలు, చేస్తున్న ఖర్చు, వాహన శ్రేణి, మీటింగ్‌లకు అనుమ తులు వంటి అంశాలను పరిశీలించాలన్నారు. ఇంటింట ప్రచారం చేయాలన్నా, ఇళ్లపై స్టిక్కర్లు, జెండాలు కట్టాలన్నా, సభలు పెట్టాల న్నా, ర్యాలీలు, బైక్‌ర్యాలీలు, ఇలా ఏది చేయాలన్నా ఆర్ఓ నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. బహుమతులు, మద్యం, నగ దు పంపిణీ వంటి వాటికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. పబ్లిక్ స్థలాలు, పార్కులు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, జెండాలు, స్టిక్కర్లు వేస్తే ఫోటోలు తీసి, అభ్యర్థి ఖాతాల్లో ఖర్చురాసి, కేసు నమోదు చేయాలన్నారు. పోలింగ్‌బూత్‌ల ఏర్పాటు, నిర్వహణ, రూట్ల ఏర్లాట్లుపై సమీక్షించారు. అనంతరం ఆమె ఎన్నికల సామగ్రి, ఈవీఎంల డిస్ట్రి బ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయ నున్న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానాన్ని పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాట్లపై ఆర్ఓ తదితరులకు సూచనలు చేశారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

వేపాడ/దత్తిరాజేరు: వేపాడ మండలంలోని బక్కునాయుడుపేట, దత్తిరాజేరు మండలంలోని షికారుగంజి మోడల్ పాఠశాలల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరోతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వాని స్తూ ప్రిన్సిపాళ్లు రావాడ ఈశ్వర రావు, ప్రసన్నలక్ష్మి శనివారం వేర్వేరుగా ప్రకటన లు విడుదల చేశారు.ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో అయిదో తరగతి చదివిన విద్యార్థులు అర్హులని, ఈనెల 31వ తేదీలోగా డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.సీఎస్ఈ.ఏపీ. జీఓవి.ఇన్ వైబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు కాపీ, ఆధార్ కార్డు , స్టడీ సర్టిఫికెట్లను మోడల్ స్కూళ్లలో అందజేయాలని వివరించారు. ఓసీ,బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75 పరీక్ష రుసుం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు మోడల్ స్కూళ్లలో ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుందని తెలిపారు. దత్తిరాజేరు మండలం విద్యార్థులు మరింత సమాచారం కో సం 91779 51662, 80086 04619 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు...

కొత్తవలస: మండలంలోని అర్దన్నపాలెం సమీపంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ పి.శివప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఈనెల 28 నుంచి మే22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ,సీఈసీ, బైపీసీ,ఎంఈసీ ఆంగ్ల మాధ్యమం గ్రూపుల్లో 40 చొప్పున సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో సాధించిన మార్కులతో పాటు రూల్ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్యసిబ్బంది

వేపాడ: మండలంలోని బక్కునాయుడుపేట కేజీబీవీలో క్షయ వ్యాధిపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేపాడ పీహెచ్‌సీ డాక్టర్ ధరణి మాట్లాడుతూ, రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, సాయంత్రం వేళ జ్వరం వచ్చినా వెంటనే కఫం పరీక్ష చేయించుకోవాలని సూచించారు. బ్యాక్టీరియా వల్ల సంక్రమించే క్షయ వ్యాధిపై తల్లిదండ్రులకు అవగాహన కలిపించాలన్నారు. ఆరు నుంచి ఎనిమిది నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ నయమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎస్ రమణ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా ఆర్ఓబీ నిర్మాణం

- రూ.12.99 కోట్లతో బ్రిడ్జి పనులు



చురుగ్గా సాగుతున్న ఆర్ఓబీ పనులు

చీపురుపల్లి: పట్టణంలోని విజయనగరం-రాజాం ప్రధాన రహదారిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రాజాం రోడ్‌లోని జి.అగ్రహారం సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి దశాబ్దాల క్రితం నిర్మించింది కావడంతో ఏడాదిన్నర క్రితమే పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో వంతెనపై భారీ వాహన రాకపోకలు నిలిపివేయాలని రైల్వేఅధికారుల సూచనల మేరకు పోలీస్‌లు భారీ వాహన రాకపోకలు నిషేధిస్తూ హెవీ హైట్ గేజ్‌లను ఏర్పాటు చేసింది.ద్విచక్రవాహనాలు,కార్లు, ఆటోలు మాత్రమే ఈరోడ్డు నుంచి ప్రయాణం సాగిస్తున్నాయి. హెవీ హైట్ గేజ్ కారణంగా విశాఖపట్నం, పాలకొండ,రాజాం ప్రయాణించే త్రీస్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ఏడాదిన్నర క్రితమే ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఇక్కడి సమస్యను రైల్వే మంత్రితో పాటు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కేంద్ర ప్రభుత్వం రూ.12.99 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆర్ఓబి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. 70 శాతం పనులు పూర్తయ్యాయని, మరి కొద్ది రోజుల్లో శతశాతం పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. నిర్మాణం పూర్తయితే గతంలో మాదిరిగానే భారీ వాహనాలు రాకపోకలు సాగించవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

పక్కాగా ఎన్నికల కోడ్ అమలు చేయాలి



కొత్తవలస: తుమ్మికాపల్లి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ చంద్రశేకర్

వేపాడ: గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వీఆర్ ఓలపై ఉందని తహసీల్దార్ సత్యం, ఎంపీడీ ఓ నిశ్చల అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వీఆర్‌ఓలకు ఎన్నికల కోడ్ అమలుపై శనివారం శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా గ్రామాల్లో రాజకీయ కార్యక్రమాలు సభలు, ర్యాలీలతో పాటు ఓటర్లను ప్రలోభపెట్టే ఎలాంటి కార్యక్ర మాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మీదేనని అన్నారు. గ్రామాల్లో విగ్రహాలకు ముసుగులు వేయడంతో పాటు ఎలాంటి రాజకీయ ఫ్లెక్సీలు లేకుండా చూడాలన్నారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు సచివాలయ సిబ్బంది, వీఆర్‌ఓలు సెలవులు పెట్టడానికి వీలులేదని చెప్పారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపతహసీల్దార్ సన్యాసినాయుడు, ఆర్ఐ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

కొత్తవలస: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అంతా సహకరించాలని కొత్తవలస సీఐ ఎస్. చంద్రశేఖర్ ప్రజలను కోరారు. మండలంలోని తుమ్మికాపల్లిలో గ్రామస్తులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఎన్నికల నియమా వళి,నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబం ధించి గ్రామంలో ఎలాంటి తగాదాలు పడరాదని, ఈ సమ యంలో కేసులు నమోదైతే శిక్షలు తప్పవని తెలిపారు. సామరస్యంగా నడుచుకో వాలని, పంతాలకు పోయి కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచ్ విరోతి కొండలరావు,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

నింబధనలు అతిక్రమిస్తే చర్యలు

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని ఎస్ఐ కె.లక్ష్మణరావు ప్రజలకు సూచిం చారు. మండలంలోని కనిమెరక గ్రామంలో శనివారం రాత్రి గ్రామస్తులకు ఎన్నికలు నిబంధ నలపై అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా ప్రజలంతా అ అధికారులకు సహక రించాలని కోరారు. అనుమతులు లేకుండా ర్యాలీలు నిర్వహించినా, ప్రచారాలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వేపాడ: పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలకు సూచనలు చేస్తున్న ఎంపీడీఓ నిశ్చల, తహసీల్దార్ సత్యం



బొండపల్లి: కనిమెరక గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లక్ష్మణరావు

నిబంధనలు పాటించాలి

లక్కవరపుకోట: ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని మండల నోడల్ అధికారి కె.రూపేష్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లా డారు. మండలంలోని జమ్మా దేవిపేట, దాసుళ్లపాలెం,కొత్తపాలెం గ్రామాల్లో దేవదాయ, ధర్మాదాయ శాఖ నిధులతో నిర్మించిన ఆలయాలను ప్రస్తుతానికి ప్రారంభించవద్దని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం అందు కుంటున్న వలంటీర్లకు ఎన్నికల నియమావళి వర్తిస్తుందని తెలిపారు. వీరు వాట్సప్ గ్రూపుల్లోను, వాట్సప్ స్టేటస్‌ల్లో రాజకీయ నాయకుల ఫొటోలు, పార్టీలకు మద్దతు గా ప్రచారం చేయరాదని తెలిపారు.ఎన్నికల నియమావళిని ఉల్లంగించిన ఖాసాపేట గ్రామ వలంటీర్ బొబ్బిలి శివను విధుల నుంచి తొలగించామని ఆయన చెప్పారు.